

తాగునీటి సమస్యకు చెక్

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి రామ్‌నగర్ బి, సిలో తాగునీటి సమస్యకు చెక్ పడింది. మంత్రి ఆర్కేరోజా ఈప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సమయంలో స్థానికులు తాగునీటి సమస్యను ఆమె దష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆమె తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కొత్త పైపులు ఏర్పాటు చేయాలని అధికారులు మంత్రికి తెలపడంతో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.1.55 లక్షలు మంజూరు చేయించారు. దీంతో బుధవారం పైప్‌లైన్ ఏర్పాటు పనులు వేగంగా జరిగింది. పనులను మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, డీఈ నరేష్, ఏఈలు పరిశీలించారు.



ఏం తి(కొ)నేటట్టు లేదు..

- టమోట కేజీ రూ.100
- అల్లం కేజీ రూ.400

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఏం తినేటట్టు లేదు.. ఏం కొనేటట్టు లేదు.. ధరలిట్టా పెరగబట్టే... అన్నట్లుగా ఉంది ప్రజల పరిస్థితి. నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో నిత్యావసర ధరలు పగలే చుక్కలు చూపుతున్నాయి. రూ.500లు తీసుకొని కూరగాయల మార్కెట్‌కి వెళ్లితే సంచి నిండా కూరగాయలు వచ్చే పరిస్థతి లేదు. ధరలు అదుపు చేస్తామంటూ ప్రభుత్వ అధికారులు నానా యాగీ చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఫలితం కనిపించడం లేదు. సన్న బియ్యం రేట్లు తగ్గిస్తామంటూ కేజీ సన్నబియ్యం రూ.44.50లకు విక్రయించేలా ట్రేడర్స్ ద్వారా కౌంటర్లు ప్రారంభించారు. ఈ కౌంటర్లకు స్పందన లేదు. టమోటా కేజీ వందకు చేరిన టమోట ధరను అదుపు చేసేలా రైతు బజార్లలో కేజీ టమోట రూ.50లకు విక్రయించేలా కౌంటర్లు ఏర్పాటు చేసినా స్టాక్ వచ్చిన గంటలోపే ఖాళీ అవుతోంది. ఉదయం 6 గంటల నుండీ కౌంటర్ల వద్ద క్యూవ్ కడుతున్నారు.



స్థానిక మార్కెట్‌లో కిలో వందరూపాయలు అమ్ముతున్న టమోటాలు

పెరిగిన నిత్యావసరాల ధరలు...

బియ్యం, పప్పు, వంట నూనెలు, కూరగాయలు ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య, మధ్యతరగతికి పగలే చుక్కలు చూపుతున్నాయి. సన్నబియ్యం సాధారణ రకం 25 కేజీలు రూ.1,400 నుండీ 1,500 అమ్ముడుపోతోంది. కందిపప్పు కేజి రూ.150 , చక్కెర కేజి రూ.40, మినపప్పు కేజి రూ.120 బహిరంగ మార్కెట్‌లో అమ్మడుపోతోంది. వీటి తోడు వంటగ్యాస్ ధర రూ.1000 ఇక కూరగాయల విషయానికొస్తే టమోట ఏకంగా కిలో రూ.100, అల్లం రూ.400, పచ్చిమిర్చి రూ.120, వంకాయ రూ.40, బెండ రూ.45, కాకర రూ.60, బీన్స్ రూ.60, బీర రూ. 40, క్యారెట్ రూ.60, క్యాబేజి రూ.40 ఇలా అన్ని రకాల కూరగాయల ధరాలు గత నెలతో పొచ్చితే రెండు రెట్లు పెరిగాయి. గత నెల టమోట కిలో రూ.30 నుంచి 40 ఉంటే గత వారం రోజులుగా కిలో టమోట రూ.100 తగ్గడం లేదు. నిత్యావసర సరుకుల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి, హోటల్ నిర్వాహకులు బెంబెలెత్తిపోతున్నారు. దినసరి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికుల పరిస్థితి ఇంకా దారుణం. నిత్యావసర వస్తువుల ధరలు అమాతంగా పెరగడంతో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. పౌరసరఫరాశాల, జిల్లా అధికారులు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సమాన్య, మధ్యతరగతి కోరుతున్నారు.

ధరలను అదుపు చేసేందుకు చర్యలు


- శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. లైసెన్స్ దార్లు, ట్రేడర్స్‌తో చర్చించి జిల్లా వ్యాప్తంగా నిత్యవసర వస్తువులను సరసమైన ధరలకు పంపిణీ చేసేలా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈమేరకు చిత్తూరు, పలమనేరు, నగరి ఇతర ప్రాంతాల్లో కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. నాణ్యమైన సన్న బియ్యం కిలో రూ.44.50పైసలు, కందిపప్పు కేజీ రూ.140 ఇతర నిత్యావసరాలు కూడా సరసమైన ధరలకు ఈ కౌంటర్ల ద్వారా విక్రయిస్తున్నాం. అలాగే టమోట కిలో రూ.50లకు రైతులు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నాం. మరో వైపు కృతిమ కొరత సృష్టించేలా స్టాక్‌ను దాచిన గోడౌన్‌లపై దాడులు చేయాలని పౌర సరఫరాశాఖకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



నిత్యావసర సరుకుల విక్రయ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న జేసీ

వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ



ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయాన్ని అందించేందుకు కషి చేస్తామని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో వికలాంగులకు అవసరమైన ఉపకరణాలను, వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన సహాయం ప్రభుత్వం తరపున అందించడానికి కషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 1,340మంది వికలాంగులకు అవసరమైన ట్రై సైకిల్‌లు, సెల్‌ఫోన్‌లు, వాకింగ్ స్టిక్‌లు, కత్రిమ అవయవాలు వంటి ఉపకరణాలను, వినికిడి యంత్రాలు మొత్తం 2,221 ఉపకరణాలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. 2022 -23 సంవత్సరంలో చిత్తూరు జిల్లాకు సంబంధించి 70మందికి జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసిన వారికి మోటరైజ్డ్ స్కూటర్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అవసరమున్న వారికి బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్‌ల పంపిణీకి తప్పకుండా ప్రభుత్వం తరపున కషిచేయడం జరుగుతుందన్నారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కషి చేస్తున్నదన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి చెందిన దాదాపు 160మందికి ఈ ఉపకరణాలు అందించడం జరుగుతున్నదన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులకు కావలసిన సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. నవరత్నాలు కార్యక్రమం ద్వారా విభిన్న ప్రతిభావంతుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, రవి శంకర్, ప్రతి నిధులు, పాల్గొన్నారు.



జాబ్‌మేళాలో ఎంపికైన విద్యార్థులు

జాబ్‌మేళాలో 549 విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక విజయం సైన్సు అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో వివిధ బహులజాతి కంపెనీల విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఈమేళాలో 549 మంది విద్యార్థులు ఎంపికైన్నట్లు విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 1000మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయం 2.5లక్షల నుండీ 6లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు విజయం విద్యా సంస్థల అధినేత, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.



కారుణ్య నియామక పత్రాలు అందిస్తున్న నగర మేయర్ అముద

కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థలో కారుణ్య నియామకం ద్వారా ఎం.కనకేశ్వర్‌కు ఉద్యోగ నియామక ఉత్తర్వులను నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ బుధవారం జారీచేశారు. నగరపాలక సంస్థలో పీహెచ్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.బాబు ఇటీవల మతి చెందడంతో ఆయన కుమారుడు ఎం.కనకేశ్వర్ కారుణ్య నియామకానికి దరఖాస్తు చేసుకున్నారు. నగర కమిషనర్ ధ్రువపత్రాల పరిశీలన, కుటుంబ సభ్యుల విచారణ నిర్వహించారు. అందుబాటులో ఉన్న ఖాళీలు, విద్యార్హతల మేరకు పీహెచ్ మేస్త్రిగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎం.కనకేశ్వర్‌కు ఉద్యోగ నియామక ఉత్తర్వులను నగర మేయర్ ఎస్.అముద బుధవారం మధ్యాహ్నం అందించారు. విధుల నిర్వహణపై అవగాహన పెంచుకొని చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని మేయర్ సూచించారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో నాగేశ్వరరావు

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి: ఎంఈఓ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఉపాధ్యాయుల సేవలు మరవలేనివని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని కీరమంద ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురువుల ద్వారానే అత్యున్నతస్థాయి ఎదుగుతారని, అన్ని వత్తులలో గురువులు బాధ్యతగా వ్యవహరించాలని అప్పుడే మరో తరం వారు అభివద్ధి చెందుతారన్నారు. అనంతరం విజయ భాస్కర్‌రెడ్డి, బాబు, వెంకట రమణ, మస్తానీలకు ఉపాధ్యాయులు శాలువ కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 రమేష్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ రాజా, సిఆర్‌పి విశ్వనాథం, ఉపాధ్యాయులు పాఠశాల కమీటీ చైర్మన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను నూతనంగా ఎంపికైన చిత్తూరు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం కార్యవర్గం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సాలువ పుష్పగుచ్చంతో సత్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు వడ్డెర సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి స్థలమంజూరుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర రాజు, కార్యదర్శి డివిఎస్ మనీ, కోశాధికారి సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు రమేష్‌బాబు, గుర్రప్ప అయ్యప్ప, యువత అధ్యక్షులు హరిబాబు, రుద్రయ్య పాల్గొన్నారు.

90 శాతం వాగ్దానాలను నెరవేర్చిన సిఎం జగన్ : పెద్దిరెడ్డి

అభివృద్ధి చేయకుంటే చొక్కా పట్టుకుని నిలదీయండి :ఎమ్మెల్సీ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- శాంతిపురం: మండలంలో బుధవారం పల్లెబాట కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి తొలిరోజు పల్లెబాట కార్యక్రమంలో మొదటి రోజు 11 పంచాయతీల్లో పర్యటించారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డికి ప్రజలు, నేతలు నుంచి ఘనస్వాగతం లభించింది. మంత్రి పెద్దిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలు శాసన సభ్యులుగా, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో రోడ్లు కూడా వేయలేదని దునుమాడారు. అలాంటి వ్యక్తిని మళ్ళీమళ్ళీ గెలిపిస్తే కుప్పం నియోజకవర్గంలో ఇంకా సమస్యలు ఎందుకున్నాయని ప్రశ్నించారు. ఎన్నికల ముందు సిఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు అన్ని 90శాతం దాదాపు గా నెరవేర్చారన్నారు. ప్రతి మండలంలో కోట్ల రూపాయల నిధులు వివిధ పథకాలు ద్వారా పేదలకు చేరుతోందని తెలిపారు. తన నియోజకవర్గం పుంగనూరులో మండలం మొత్తం తిరిగితే వచ్చేది 10 అర్జీలు మాత్రమే అందులో అధికంగా అర్హత లేనివే ఉంటాయి. కానీ కుప్పంలో ప్రతి పంచాయతీలో వందల కొద్ది అర్జీలు తమకు అందుతున్నాయి. తాను మంత్రి హోదాలో పర్యటన చేస్తుంటే ఇన్ని అర్జీలు వస్తుంటే మరి కుప్పంలో ఇన్ని సంవత్సారాలు చంద్రబాబు ఏమి చేసినట్టని ప్రశ్నించారు. ఇప్పుడు అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో హంద్రీనీవా నీరు అందిస్తానని చంద్రబాబు అంటున్నారు. సీఎంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 95 శాతం హంద్రీనీవా పనులు చేస్తే ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు మిగిలిన 5 శాతం పనులు పూర్తి చేయలేదని త్వరలో ఆ పనులు తామే పూర్తి చేసి సిఎం వైఎస్ జగన్‌తో ప్రారంభోత్సవం చేస్తామని హామీ ఇచ్చారు. కుప్పంలో చంద్రబాబు ఓడుతారా లేదా అని రాష్ట్రమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తుందని, ఆయన ఓడితే రాష్ట్రానికి శని పోతుందన్నారు. అందుకే తాను ప్రతి గ్రామంలో తిరుగుతున్నానని ఇకపై ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకునే టిడిపి ఆటలు సాగనివ్వబోమన్నారు. చంద్రబాబు ఓట్లు అడగకుండా, నామినేషన్ వేయడానికి కూడా రాలేని వారికి ఓటు వేయడం అవసరమా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో భరత్‌ను ఎమ్మెల్యేగా, రెడ్డప్పను ఎంపిగా గెలిపించాలని కోరారు. భరత్‌ను శాసనసభ్యుడిగా గెలిపిస్తే కుప్పం నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో తీసుకొని వెళ్తామని ప్రకటించారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో కుప్పం నియోజకవర్గ అభివద్ధికి తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నేను అభివద్ధి చేయనప్పుడు చొక్కా పట్టుకుని ప్రశ్నించే హక్కు మీకుందని అన్నారు. జడ్పీ చైర్మన్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తన మామకు వెన్నుపోటు పొడిచి అధికారాన్ని హస్తగతం చేసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకునే ఏకైక వ్యక్తి చంద్రబాబుని విమర్శించారు. ఎంపీ ఎన్.రెడ్డప్ప మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీలో ఎంపీగా కొనసాగిన వ్యక్తి ప్రజలకు తెలుసా అని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఎన్నికైనప్పటినుంచి వందలసార్లు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నానని మరోసారి తనకు ఎంపీగా అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, నరేష్ కుమార్‌రెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ డి.సుధీర్, మండల జడ్పీటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ కే.వసుంధర కోదండరెడ్డి, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, జె.చక్రపాణిరెడ్డి, నడింపల్లి శ్యామరాజు, టీవీ పట్టాభి, సరస్వతి రమేష్, సెందిల్ కుమార్, ఏఎస్ విద్యాసాగర్, వనిత శ్రీనివాస్, వి.పెద్దన్న, నాగభూషణమ్మ సుబ్బరాజు, జెఎం కష్ణమూర్తి, విశాలాక్షి సుకుమార్, వీరభద్రప్ప, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

యాసిడ్ అమ్మకాలపై ఆంక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు సబ్-డివిజన్ పరిధిలోని యాసిడ్ అమ్మకాలపై శ్రీనివాసమూర్తి బుధవారం జిల్లా పోలీస్ క్లబ్ సమావేశ మందిరంలో యాసిడ్ అమ్మకందార్లతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ మహిళల పైన, బాలికల పైన ప్రాణాంతకమైన యాసిడ్ చల్లడం వంటి తీవ్రమైన నేరాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టడానికి పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. అందులో భాగంగా సబ్-డివిజన్ పరిధిలో యాసిడ్ సులభంగా మార్కెట్లో ఎక్కడ దొరుకుతుంది, ఏఏ దుకాణాల వారు వాటిని అమ్ముతున్నారు, వారికి సరియైన లైసెన్సులు, అధికారపత్రాలు, అనుమతులు ఉన్నాయా అనే కోణంలో ఈరోజు విక్రయదారులతో సమావేశం ఏర్పాటు చేసామన్నారు. సంబంధిత దుకాణదారులు యాసిడ్‌ను ఎక్కడ నుండి కొనుగోలు చేస్తున్నారు, ఏపరిమాణంలో చేస్తున్నారు, ఎవరికి అమ్ముతున్నారు, తగిన రికార్డులను నిర్వహించాలని సూచించారు. యాసిడ్ నిల్వ ఉంచడానికి తగిన భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నారా లేదా అనే కోణంలో కూడా ఆరా తీసారు. యాసిడ్ అమ్మకాలలో అక్రమ పద్ధతులు అనుసరించినా, పరిమితికి మించి నిల్వ చేసినా అర్హులు కాని మైనర్లలకు, యువకులకు యాసిడ్ అమ్మినట్లు తెలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చిత్తూరు ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి, ఈస్ట్ ఇన్స్పెక్టర్ గంగి రెడ్డి, వెస్ట్ ఇన్స్పెక్టర్ రవి శంకర్ రెడ్డి, కల్లూర్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసులు, సబ్-డివిజన్ ఎస్ఐలు, దుకాణదారులు పాల్గొన్నారు.

పలమనేరు: మహిళలపై, బాలికలపై యాసిడ్ దాడులను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు సబ్-డివిజన్ పరిధిలోని యాసిడ్ అమ్మకాలు జరిపే వారితో పలమనేరు డి.ఎస్పీ సుధాకర్ రెడ్డి సమావేశం గంగవరం సర్కిల్ ఆఫీస్ నందు బుధవారం నిర్వహించారు. డి.ఎస్పీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ..యాసిడ్ అమ్మకాలు జరిపే దుకాణదారులపై దాడులు నిర్వహిస్తామని అటువంటి సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు తనిఖీలలో తేలితే వారిపై తగు క్రిమినల్ చర్యలు, అపరాధ రుసుం విధించుటకు నివేదికలు కూడా పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో పలమనేరు పట్టణ ఇన్స్పెక్టర్ సి.చంద్రశేఖర్, గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, పుంగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.మధుసూదన్‌రెడ్డి, బంగారుపాలెం ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ నాగరాజ్ రావు, ఎస్ఐలు టి.లోకేశ్వర్, తహశీల్దార్ దుకాణదారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసమూర్తి



రాజ్యాంగ హక్కులు తెలుసుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యార్థులకు రాజ్యాంగ కల్పించిన హక్కులు, చట్టాల గురించి విద్యార్థి దశలోనే తెలుసుకోవాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి రబ్బానీ బాషాతో కలసి చిత్తూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోని బీసీ,. ఎస్సి, ఎస్టి విద్యార్థులకు వసతి గహాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల పైన, బాలల హక్కులకు సంబంధించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగ కల్పించిన హక్కులు చట్టాల గురించి విద్యార్థి దశలోనే అవగాహ కలిగి ఉండాలన్నారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఉత్తర్వుల మేరకు, రాష్ట్ర న్యాయ సేవఅధికార సంస్థ ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గహాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందిస్తున్నారా లేదా పిల్లలు బాగా చదువుతున్నారు లేదాని పరిశీలించాలని ఆదేశించారాని తెలిపారు. ప్రభుత్వం మీకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, అందరు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు చూచించారు. పిల్లలకు ఏమైనా సమస్యలు ఉంటే 08572 231688 ఫోన్‌చేసి చెప్పవచ్చును విద్యార్థులకు చూచించారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ, సాధికారత అధికారిణి మాట్లడుతూ జిల్లా ఎస్సి,ఎస్టీ,బిసి వసతి గహాలు 115 ఉన్నాయని,అందులో సుమారు 12 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ప్రత్యేకంగా వసతి గహాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని వసతి గహాలలో తాగునీరు, మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. సహాయ సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కార్యాలయం పర్యవేక్షకులు మురగేష్, ప్రిన్సిపాల్ రేఖ, వార్డెన్లు పిల్లలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

మహిళా హక్కుల రక్షణకు పోరుయాత్ర

ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి



కరపత్రాలను విడుదల చేస్తున్న ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి

ప్రజాశక్తి- వికోట: మహిళలపై జరుగుతున్న అకత్యాలు అరికట్టి అత్యాచారాలు నివారించే లక్ష్యంతో చేపట్టిన మహిళల పోరుయాత్ర జాతను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లాకన్వీనర్ భువనేశ్వరి పిలుపునిచ్చారు. మహిళల పోరు యాత్ర జాతాను ఈనెల 28నుండి ఆగస్టు 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను వీకోటలో బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ హింస లేని సమాజం కోసం జరుగుతున్న రాష్ట్రయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహిళలకు చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు అత్యాచారాలకు పాల్పడే నిందితులను పాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారించి కఠినశిక్ష విధించాలన్నారు. అలాగే స్త్రీల పట్ల హింస, అస్లీలత, అసమానతులను ప్రేరేపించే చలనచిత్రాలను, టీవీ సీరియల్‌తో పాటు ఇంటర్నెట్లపై నిషేధం విధించాలన్నారు. మద్యం, మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన ఆంక్షలు విధించాలన్నారు. మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని కోరారు. పైలక్ష్యంతో చేపట్టిన యాత్రను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోకన్వీనర్ జీవిత, సిఐటియు మండల కార్యదర్శి అనిత, అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి శ్యామల, పంచాయతీ కార్యదర్శి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- గంగవరం: గంగవరం మండలం గండ్రాజుపల్లె 1,2 సచివాలయాల పరిధిలో రెండవరోజు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం మర్రిమాకులపల్లి, సామలగడ్డ, ఏబి ఇండ్లు, గండ్రాజుపల్లె, నాలుగు రోడ్లలోని నిర్వహించి 538 గృహాలను బుధవారం పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ ప్రజలకు బుక్లెట్లను అందజేశారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకే దక్కుతుందని ఆయన అన్నారు. రాజకీయాలు, పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమపథకాలు అందిస్తోందని తెలిపారు. సర్పంచ్ మల్లికార్జున్, ఎంపీటీసీ భాస్కర్, అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపిపి యువరాజ్

అభివృద్ధి పనులు వేగవంతం: ఎంపీపీ

ప్రజాశక్తి- వికోట: మండల పరిధిలో ప్రభుత్వపరంగా జరుగుతున్న అభివద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు ఎంపీపీ యువరాజ్ తెలిపారు. మండల పరిధిలోని ముదరందొడ్డి పంచాయతీ దిగువ నడిపేపల్లి గ్రామంలో నూతన సిమెంట్ రోడ్ నిర్మాణానికి బుధవారం వారు భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ , జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు సహకారంతో మండలంలోని అన్ని పంచాయతీల్లో అభివద్ధి పనులను వేగవంతం చేశామన్నారు. స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు సమన్వయంతో పనులను మరింత వేగవంతం చేయాలని కోరారు. వైస్ఎంపీపీ లక్ష్మణ్రెడ్డి, సర్పంచ్ దామోదర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్షులు అమర్నాథ్, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ సేతు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కోసం ఎంపీని కోరిన మిద్దింటి



ప్రజాశక్తి- చౌడేపల్లి: చౌడేపల్లిలో డిగ్రీకళాశాలను ఏర్పాటు చేయాలని పార్లమెంట్ పానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డిని రాష్ట్ర యువకాపునాడు అధ్యక్షులు మిద్దింటి కిషోర్బాబు కోరారు. ఎంపీ నివాసంలో మిద్దింటి కలసి పుంగనూరు నియోజకవర్గ సమస్యలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈమేరకు చౌడేపల్లిలో ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత చదువుల కోసం విద్యార్థులు దూరప్రాంతాలకు వెళుతున్నారనీ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులకు విపరీత ఆర్థికభారంతో సతమతమవుతున్నారని ఎంపి దష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వారి సమస్యలను గుర్తించి చౌడేపల్లెలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరినట్లు మిద్దింటి వివరించారు. ఈమేరకు ఆయన సానుకూలంగా స్పందించారని కళాశాల ఏర్పాటుకు కషిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఎంపీకి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

ఉద్యోగాలకు ఎంపికైన

మదర్ థెరిసా విద్యార్థులు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని మదర్ థెరిసా విద్యాసంస్థలు ప్రాంగణంలో జరిగిన ఇంటర్వ్యూలలో ఎనిమిది మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు తెలియజేశారు. ఈ సెలక్షన్ బెంగళూరుకు చెందిన ఓసాఫ్ట్వేర్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిందని, వీరు సిఎస్ఇ కోర్స్కు చెందిన ఏడుగురు, ఈసీఈ కోర్స్కు చెందిన ఒకరిని సెలెక్ట్ చేశారని తెలిపారు. వీరికి సంవత్సరానికి 7లక్షల రూపాయలు గౌరవ వేతనం ఉంటుందని, వీరి ఉద్యోగాలకు వెళ్ళొచ్చని తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి ప్రసాద్, అకాడమిక్ అధికారి రాజేందర్రెడ్డి, ఉపాధ్యాయులుఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

సీమ అభివృద్ధే 'మిషన్ రాయలసీమ లక్ష్యం'

ప్రజాశక్తి- గంగవరం: సీమ అభివృద్ధే మిషన్ రాయలసీమ కార్యక్రమ లక్ష్యమని గంగవరం తెలుగు యువత అధ్యక్షులు గిరిధర్ గోపాల్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న మిషన్ రాయలసీమ కార్యక్రమాన్ని తెలుగు యువత నాయకుల ఆధ్వర్యంలో గంగవరం పంచాయతీ పరిధిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రానున్న ఐదేళ్లలో రాయలసీమ ప్రాంతాన్ని ఒక ప్రణాళిక ప్రకారం అభివద్ధి చేస్తామని యువనేత హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఉపాధికి గమ్యస్థానంగా రాయలసీమను మారుస్తామన్నారు. ఇప్పటివరకు రాయలసీమ ప్రాంతానికి ఏమి చేసినా అది తెలుగుదేశం ప్రభుత్వమే చేసిందని, తెలుగుదేశం అధికారంలోకి వస్తే రాయలసీమ ప్రాంతాన్ని ప్రగతి కేంద్రంగా, ఉపాధి, ఉద్యోగాలకు గమ్యస్థానంగా మార్చేందుకు తెలుగుదేశం కషి చేస్తుందన్నారు. మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మంజునాథ్రెడ్డి, నాయకులు చందు, లోకేష్, ఉమా, సుబ్బు, తాజ్ కుమార్, వెంకీ, మధు, బాబు పాల్గొన్నారు.


కెనాన్ సంస్థ ఆధ్వర్యంలో

ఫోటోగ్రాఫర్లకు వర్క్షాప్

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు పీజేసీ కళ్యాణ మండపంలో కెనాన్ సంస్థ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు అత్యాధిక కెమెరాలలో ఫీచర్ల గురించి రాష్ట్ర కెనాన్ యాజమాన్యం అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సాంకేతికత పెరిగిన కారణంగా ఫోటోగ్రాఫర్లకు అవగాహన చాలా అవసరమని, పలమనేరులో ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఫోటోగ్రాఫర్లు అన్నారు. వరుణ్ ఆంధ్రప్రదేశ్ కెనాన్ ఎఎస్ఎం, వాసు కెనాన్ షోరూం తిరుపతి, రాష్ట్రకార్యదర్శి మోహన్రాజ్, పలమనేరు ఫోటోగ్రఫీర్స్ అధ్యక్షులు వెంకటేష్, భూపాల్కుమార్, మదనపల్లి అధ్యక్షులు రాజేష్ , వి.కోట అధ్యక్షులు మునిగౌడ, పుంగునూరు అధ్యక్షులు ప్రభు, పలమనేరు, బైరెడ్డిపల్లి, పుంగనూరు, మదనపల్లి, వీకోట, బంగారుపాలెం, చిత్తూరు, తిరుపతి. ఫోటోఅండ్ వీడియోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

ధరల నియంత్రణకు కందిపప్పు విక్రయ కేంద్రాలు

తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



ప్రజాశక్తి- నగరి: ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్కువ కందిపప్పు విక్రయించే ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డిఅన్నారు. బుధవారం పౌరసఫరాలశాఖ ఆదేశాల మేరకు పళ్లిపట్టు రోడ్డులో ఐదు కందిపప్పు విక్రయ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిపప్పు విక్రయ కేంద్రాలలో రూ.140కే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలో లభిస్తుందన్నారు. త్వరలో ధరల నియంత్రణ జరుగుతుందని అప్పటివరకు తక్కువ ధరకు అందించే విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దేవేంద్రాచారికి పురస్కారం

ఆగస్టు 6న ఘనసన్మానం

ప్రజాశక్తి - పలమనేరు: ప్రముఖ రచయిత పలమనేరు బాలాజీ తన తల్లి కెఎన్.జయమ్మ జ్ఞాపకార్థం సాహిత్యరంగంలో ప్రగతిశీల భావాలతో ఉత్తమ సాహిత్య కషి చేస్తున్న సాహిత్యకారులకు రెండు సంవత్సరాలకు ఒకసారి కెఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారాన్ని ఇవ్వాలని నిర్ణయించామని, అలాగే పురస్కారగ్రహీతకు పురస్కారంతోపాటు రూ.25వేలు నగదు అందచేస్తామని తెలిపారు. ఈ పురస్కారాన్ని ప్రముఖ రచయిత సుంకోజి దేవేంద్రాచారి తన సాహిత్యకృషికి గుర్తింపుగా పొందనున్నారు. ఆగస్టు నెల 6వ తేదీన పలమనేరు–గంగవరం, సాయిగార్డెన్ సిటీలోని కళామందిరంలో జరిగే సాహిత్య సభలో రూ.25వేలు నగదు బహుమతితోపాటు ఆయన్ను ఘనంగా సన్మానించనున్నారు. ఈనగదు పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత ఆర్ఎం.ఉమామహేశ్వరరావు, సి.భానుమూర్తిరెడ్డి, నాయుని చంద్రశేఖరమూర్తి ద్వారా అందజేస్తామని పలమనేరు బాలాజీ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు గాలి కట్టమంచి బాలకష్ణారెడ్డి, జి.వెంకటకష్ణ, విఆర్.రాసానిలి, డాక్టర్ కె.రామలక్ష్మి, లోసారి సుధాకర్, సాకం నాగరాజ, పల్లిపట్టు నాగరాజు, వంగాల సంపత్రెడ్డి (సాహితీ గోదావరి), గంటా మోహన్ హాజరవుతారని ఆయన తెలిపారు.





రచయిత సుంకోజి దేవేంద్రాచారి, ఆయన రచనలు

సుంకోజి దేవేంద్రాచారి గురించి..

తల్లిదండ్రులు సుంకోజి ఈశ్వరమ్మ, సుంకోజి రెడ్డెప్పాచారి. 22 జూలై 1974న మదనపల్లె తాలూకా ముదివేడులో జన్మించారు. స్వస్థలం చిత్తూరు జిల్లా కేవీపల్లె మండలంలోని గుర్రెడ్డిగారిపల్లి. విద్యాభ్యాసం కేవీ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పీలేరు ప్రభుత్వ కళాశాల. వత్తి రీత్యా జర్నలిస్టు, ప్రవత్తి సాహితీ వ్యాసంగం. 2002లో ఆంధ్రజ్యోతిలో ఉద్యోగ ప్రస్థానం మొదలు. రెండేళ్ళు హైదరాబాదులోని నవ్య వీక్లీలోనూ పని చేశారు. ప్రస్తుతం ఆంధ్రజ్యోతి కడప జిల్లా ఎడిషన్ ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. ఈయన సహచరి దేవిక, కుమార్తె యుక్త.

మొదటి కథ బంగారు పంజరం 17 నవంబర్ 1997 వార్త దినపత్రికలో అచ్చయింది. ఇప్పటి వరకూ సుమారు వంద కథలు, రెండు వందల కవితలు, 7 నవలలు రాశారు. 25 మంది ప్రముఖ సాహితీవేత్తలను ఇంటర్వ్యూ చేశారు. ఇంటర్వ్యూలన్నీ నవ్య నీరాజనం 'పేరిట' నవ్య' వార పత్రికలో ప్రచురితం అయ్యాయి.

పురస్కారాలు


- జిల్లా ఉత్తమ యువరచయిత పురస్కారం –2005 (చిత్తూరు జిల్లా – రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ)
- రాష్ట్రస్థాయి ఉత్తమ యువరచయిత పురస్కారం – 2005 (రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ)
- భారతీయ భాషా పరిషత్ యువ పురస్కారం –2008 (కలకత్తా)

ఏరంగినేని యల్లమ్మ సాహిత్య పురస్కారం –2009 (సిరిసిల్ల)

- బీఎస్ రాములు విశాల సాహితీ పురస్కారం –2009 (హైదరాబాదు)
- గురజాడ కథా పురస్కారం – 2014 (కడప)
- ఉగాది పురస్కారం – 2018 (హొసూరు),
- తెలుగు భాషా పురస్కారం –2018 (పలమనేరు)
- పెద్దిభొట్ల సుబ్బరామయ్య స్ఫూర్తి పురస్కారం –2018 (విజయవాడ)
- డాక్టర్ వి.చంద్రశేఖరరావు స్మారక పురస్కారం – 2021(గుంటూరు)
- ఎమ్మెస్సార్ స్మారక పురస్కారం –2022
- ఉత్తమ జర్నలిస్టుగా 2013లో ఎ.ఎస్.సుందరరాజులు స్మారక పురస్కారం (తిరుపతి)

మొత్తం నవలలు: 1. నీరు నేల మనిషి. 2. వెన్నెముక, 3. అమ్మానాన్నకు, 4. మిస్సింగ్, 5.రెక్కాడినంత కాలం, 6. సహవాసి, 7.మనిషి

రూ.34కోట్లతో బడబండ్ల వంక ప్రాజెక్ట్




ప్రజాశక్తి- రొంపిచర్ల: రూ.34కోట్లతో బడబండ్ల వంక ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ రొంపిచెర్ల– పులిచర్ల మండలాల సరిహద్దులోని బడబండ్ల వంకపై సాగునీటి ప్రాజెక్టు నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు 70శాతం పూర్తి అయ్యాయని అన్నారు. రూ.38లక్షలతో కదిరప్పనాయని చెరువు పనులు జరుగుతున్నాయని తెలిపారు. మండలంలో 2020 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. 862 ఇండ్లు ఇప్పటికీ పూర్తి చేశామని, ఇండ్ల నిర్మాణ పనులకు రూ.19 కోట్లు ఖర్చు చేశామన్నారు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లకు అదనంగా మరో రూ.13వేలు ఇస్తున్నామని లబ్ధిదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న 90 రోజులలో ఇండ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. తహశీల్దార్ అమర్నాథ్ మాట్లాడుతూ చల్లంపల్లి సాగునీటి ప్రాజెక్టు ముంపు భూములకు రూ.8.92కోట్లు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. వారంరోజుల్లో రైతులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. మండల పశువైద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ మండలానికి 24గడ్డి కత్తిరించే యంత్రాలు మంజూరు అయ్యాయని పాడిరైతులకు రూ.24,400లకు ఇస్తామని తెలిపారు. కావలసిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పాడి ఆవులు మతి చెందితే భీమ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. రొంపిచెర్ల పిహెచ్సిలో 6బెడ్లకు రెండు మాత్రమే ఉన్నాయని, బెడ్ల కొరతను నివారించాలని మండల ఆరోగ్య వైద్యాధికారి రాజేశ్వరి కోరారు. త్వరలోనే ప్రాథమికఆరోగ్యకేంద్రం కమిటీని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు ఎందుకు చేయడం లేదని ఎంపీపీ ప్రశ్నించారు. మొదటి కాన్పులు కష్టం అవుతుందని పీలేరుకు రెఫర్ చేస్తున్నామని రాజేశ్వరి తెలిపారు. ట్రాన్స్కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలను మూడు ఫేసులలో విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ పనులు మూడు నెలలలో పూర్తి అవుతాయన్నారు. సభకు గైడ్ హాజరైన అర్టికల్చర్ సిబ్బందికి మేము ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఎంపీపీ సూచించారు. జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి, సింగల్ విండో చైర్పర్సన్ దేవులపల్లి హరినాథ్ రెడ్డి, వైస్ఎంపీపీ విజయ శేఖర్ బాబు, ఎంపీడీవో రాజేంద్ర, సర్పంచులు ఇబ్రహీంఖాన్, దేవులపల్లి నాగిరెడ్డి, ఆన్సర్ భాష, సుధారాణి, జీవలత, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓ రాజేంద్రన్కు ఘనసన్మానం



ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండల ఇన్చార్జ్ ఎంఈవోగా పనిచేసిన రాజేంద్రన్కు పలువురు టీచర్లు, టీచర్ యూనియన్ నేతలతో కలిసి ఎంఈఓలు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్రెడ్డిలు బుధవారం ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇన్చార్జి ఎంఈఓగా రాజేంద్రన్ సేవలను కొనియాడారు. అనంతరం శాలువ కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీచర్ యూనియన్ నేతలు చెన్నకేశవరెడ్డి, గంగాధరం, కోటి రాజేంద్ర, కమలాపతి నాయుడు, పలు టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు...



బైరెడ్డిపల్లి: మండలంలోని బెల్లమడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లినఉపాధ్యాయులు చిరంజీవి, నాగభూషణం, బాలకృష్ణమూర్తి, ముంతాజ్, గిరిరాజాలు పాఠశాల అభివృద్ధికి వారు చేసిన సేవలు ఎనలేనివని ఎంఈవో సాయిలీల అన్నారు. బుధవారం వారిని హెచ్ సురేఖ, లలితమ్మ, ఉపాధాయులు రెడ్డిరాణి, మోహన్, అంజప్ప, మంజునాథ్, శ్రీనివాసులు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



ప్రజాశక్తి- వెదురుకుప్పం: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు పొంద వచ్చు అని జిల్లా అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పట్టాభిరెడ్డి, ఎన్ఎఫ్ఎఫ్ ట్రైనర్ చందు తెలిపారు. బుధవారం మండలంలోని కాపుమొండి వెంగనపల్లిలో ప్రకృతి పంటను పరిశీలించారు. వేరుశనగ పంట పొలంలో అంతర్పంటలైన జొన్న, మొక్కజొన్న అలాగే వరుస క్రమంది కంది, అలసంద వంటి పంటలు వేసుకోవాలన్నారు. సాగు చేసిన పంటలను పరిశీలించారు. అలాగే వరి పంటసాగు కాలిబాటలో గట్టు పై పండ్ల మొక్కలు, బంతి లాంటి మొక్కలను సాగుచేయాలని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తయారుచేసిన ద్రవజీవామృతం, కసాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం వలన భూమి ఆరోగ్యంతోపాటు మానవాళి మనుగడకు ఆధారం అని చెప్పారు. ఎంసిఏ హనుమంతు, ఐసిఆర్పిలు వెంకటేష్, మురళి, రైతులు హరినాథ్ రెడ్డి, యధువర్ధన్ రెడ్డి, గుణశేఖర్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తనిఖీ

ప్రజాశక్తి -గంగాధర్ నెల్లూరు: మండలంలోని కలిజవేడు పంచాయతీ కే.వెంకటాపురంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ను డీఎం అండ్ హెచ్ఓ ప్రభావతి బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని వద్ధులు, గర్భవతులు, బాలింతల వద్ద వైద్యసేవలు గురించి ఆమె ఆరా తీశారు. ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి డాక్టర్ ప్రశాంతి, సిహెచ్ఓ శ్రీనివాసులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి -పులిచెర్ల: తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు ఎంఈఓ పోకల తాతయ్య తెలిపారు. కల్లూరు జెడ్పి ఉన్నత పాఠశాలకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో జడ్పీ నిధులను మంజూరు చేయించడంతో నూతన బోరు, పైపులైను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రాంగణంలో బుధవారం తాగునీటి బోరు మోటర్ను సర్పంచ్ షుకూర్, ఎంపీటీసీ రెడ్డి, బాబుల్లా చేతుల మీదుగా ప్రారంభించారు. ఎంఈఓ పోకలు తాతయ్య మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యపై ఇటీవల మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తక్షణ స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి జడ్పీ నిధులను మంజూరు చేయించారన్నారు. దీంతో ఇటీవల నూతన బోర్ వేయడం జరిగిందన్నారు. అనంతరం పైపులైను ఏర్పాటు చేశామని తెలిపారు. పాఠశాలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వెంకట సిద్దులు, రాజేంద్ర, వెంకటరమనారెడ్డి, రహమత్బాష, గురవయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



నూతన తాగునీటి బోరును ప్రారంభిస్తున్న ఎంఈవో


క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి- చౌడేపల్లి: చౌడేపల్లి ప్రధాన రహదారి పెద్దఎల్లకుంట్ల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. సదుం మండలం గాండ్లపల్లికి చెందిన భానుప్రకాష్ ద్విచక్ర వాహనంలో పుంగనూరు నుంచి వస్తుండగా ఎదురుగా వస్తున్న పులిచర్లకు చెందిన బొలెరో వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు భానుప్రకాష్ అక్కడికక్కడే మతి చెందాడు. జరిగిన ఘటనపై ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దంపతులు అదృశ్యం..

ఆచూకీ తెలపాలని విజ్ఞప్తి





ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: భార్య భర్తలు అదృశ్యం అయ్యారని, వారి ఆచూకీ తెలిస్తే ఎస్ఆర్ పురం పోలీసులకు తెలియజేయాలని ఎస్సై షేక్షావలి బుధవారం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండలం గంగమ్మగుడి గ్రామానికి చెందిన ఆంజనేయులు నాయుడు (58) అతని భార్య చిన్న పాపమ్మ (50) భార్య భర్తలు. వీరికి పిల్లలు లేకపోవడంతో మనస్థాపం చెంది జూలై 15వ తేదీ శుక్రవారం నుంచి వీరు ఆచూకీ కనిపించలేదని తెలిపారు. వారి బంధువులు చుట్టుపక్కల, ఇతర ప్రదేశాల్లో వారి కోసం వెతికారని వారు కనిపించక పోవడంతో జూలై19 తేదీ పోలీసులకు తెలియజేయడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ షావలి తెలిపారు. వీరు ఎక్కడైనాకనిపిస్తే 94409 00692 తెలియజేయాలని కోరారు.

డిసిసిబి బ్యాంక్ చైర్మన్ను కలిసిన మంత్రి



మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కుప్పం పర్యటనలో భాగంగా బైరెడ్డిపల్లి మీదుగా వెళ్తూ డీసీసీబీ ఛైర్మన్ మొగసాల రెడ్డెమ్మ క్రిష్ణమూర్తి నివాసానికి బుధవారం రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా వారు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి తీపి పానీయం అందించారు. అనంతరం మంత్రితో కలిసి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి యం.కష్ణమూర్తి, యం.రెడ్డప్ప, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూపా జై కుమార్, చైనీస్ చక్రవర్తి, రెడ్డి వీనస్, సర్పంచులు కొమ్ము వెంకటేష్ రమణారెడ్డి, ఉప సర్పంచ్ బ్రెజ్ బాషాలు కుప్పం పర్యటనకు వెళ్లారు.